www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

గురువారం 9 జనవరి 2025

సంపుటి :06 సంచిక : 222 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ జి.నగేష్



2 లో..

## శిశు సంరక్షణ సంస్థ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- 50 సంరక్షణ కేంద్రాలలో 23 వందల మంది విద్యార్థులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**
శిశు సంరక్షణ సంస్థలలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధ్రువీకరణ (సర్టిఫికెట్లను) పత్రాలను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు,50 శిశు సంరక్షణ కేంద్రాల్లో 2300 మందికి పైగా పిల్లలు ఉన్నారని తెలిపారు, బుధ వారం నాడు మందికి వివిధ రకాల సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, కార్పొరేటర్ విజయారెడ్డి



2 లో..

, యూనిసెఫ్ ప్రతినిదులు, ఇతరఉన్నతాధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పుల్లెల గోపీచంద్

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధ వారం నాడు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం శుభ పరిణామమని, క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలిపారు. అలాగే రాష్ట్రంలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు, తెలంగాణ రాష్ట్రం క్రీడలకు నిలయంగా మారాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.



## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

- ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ
- ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జనవరి8( వెలుతురు):**



దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది.

2 లో..

## గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి 2,600 కోట్లు

- మంత్రి సీతక్క



2 లో..

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**
మహా నగరంలో రోడ్లు ఏవిధంగా పటిష్టంగా ఉంటాయో అదే స్థాయిలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కూడా ఉండాలని రాష్ట్ర మంత్రి సీతక్కఅధికారులకు సూచించారు,రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మించడానికి 2 వేల 6 వందల కోట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాలతో

# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా






### భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా

### ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా

### రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

### విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

2 లో..

**విశాఖపట్నం,జనవరి8( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. 'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ

## ఎన్‌డిఎను నమ్మి ప్రజలు పట్టం కట్టారు

- బలమైన భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం
- మోడీ కారణంగా 2లక్షల కోట్ల అభివృద్ధి పనులు
- విశాఖ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు
- గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం
- రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం
- ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ
- ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం
- విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు



## కేసులు అసలు సమస్యే కాదు

- ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

2 లో..



## బీజేపీ దళిత కార్యకర్త నందురాజ్ నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఆరోగ్య పరిస్థితిపై ఆరా

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- కాంగ్రెస్ ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందంటూ ఆగ్రహం
- బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలెవరూ బయట తిరగలేరని హెచ్చరిక

**హైదరాబాద్ వెలుతురు 08:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ఘటనలో గాయపడిన దళిత కార్యకర్త నందురాజ్



కుటుంబాన్ని పరామర్శించారు. పాతబస్తీలో బహదూర్ పురాలోని నందు ఇంటికి వెళ్లిన బండి సంజయ్ ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తలకు గాయం కావడంతో చికిత్స తీసుకున్నట్లు నందు వివరించారు. ఈ సందర్భంగా దాడి ఘటన పూర్వాపరాలను కేంద్ర మంత్రి అడిగి

2 లో..

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి

2 లో..

**హైదరాబాద్,జనవరి8( వెలుతురు):**
రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

- లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
- కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన

**హైదరాబాద్,జనవరి8( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను

2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 08:**

అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు రూపాయలు 11 కోట్ల వ్యయంతో పట్టణంలోని పలు కాలనీలో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వారు మాట్లాడారు ఎన్నో ఏళ్ల నుంచి కాలనీవాసులు రోడ్డు గురించి అడుగుతున్నారని గెలిచిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని వారన్నారు వీటితోపాటు ఇతర కాలనీలో రోడ్ల నిర్మాణానికి రూపాయలు 40 కోట్ల భయంతో ప్రతిపాదనలు పంపించామని అవి మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని వారన్నారు గతంలో పార్టీ కౌన్సిలర్లను చూసి పనులు చేసేవారని కానీ ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పార్టీలకతీతంగా అవసరమున్న ప్రతి కాలనీలో సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లాలమన్న కృష్ణ యాదవ్. ఆకుల ప్రవీణ్. శ్రీనివాస్ యాదవ్ ముఖ్యరా శ్రీనివాస్ దయాకర్ ధోని జ్యోతి. ముకుంద్ తదితరులు పాల్గొన్నారు

## శిశు సంరక్షణ సంస్థ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ శిశుకేంద్రాల్లో సంరక్షణ పొందుతున్న 1330 మందికి పైగా వివిధ రకాల గుర్తింపు , విద్యాపరమైన ,వారి కుల ,నివాస , ఆధార్ తదితర సర్టిఫికెట్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, డీఆర్ ఓ అధికారులకు అభినందనలు తెలిపారు, సర్టిఫికెట్ పొందుతున్న వారికి భవిష్యత్ లో అంతా మంచే జరగాలని జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న మీకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, భవిష్యత్ కార్యక్రమాల్లో కూడా ఉపాధి ఇతర రంగాల్లో కూడా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు,ఇప్పుడున్న 50 శిశు విహార్ కేంద్రాల్లో 6 ప్రభుత్వం నడుపుతుందన్నారు, మిగతావాటికి కూడా ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది,ఇలాంటి ప్రక్రియ దేశంలో ఎక్కడ జరగడం లేదని మంత్రి తెలిపారు,హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కాకుండా కాస్మోపాలిటన్ సిటీ అన్ని రకాల ప్రాంత ప్రజలు ఇక్కడ ఉంటారు.ఇటువంటి వ్యవస్థ లో ఉన్న వారికి ఆధారాలు ఉండలని జిల్లా యంత్రాంగం ప్రతిష్టగా తీసుకుందని చెప్పారు,గుర్తింపు మనిషి ఐడెండిటీ మనం భవిష్యత్ లో బయటకు వెళ్ళినప్పుడు ఇది చాలా అవసరం ఆ సర్టిఫికెట్ ద్వారా మీకు వచ్చే కోటాలో అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నా అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,మీరు మంచిగా చదువుకొని కాంపిటేటివ్ స్పిరిట్ లో ముందుకు పోవాలి,ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, సమాజంలో నాకెందుకు అనుకోకూడదు.రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతున్నాయి.. రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్నాయని అన్నారు, అర్ఫాన్స్ విషయంలో ప్రజా పాలన ప్రభుత్వం మంత్రులు ,అధికారులు సానుకూలంగా ఉందన్నారు, ఏదైనా సమస్య వస్తే పరిష్కారం చేయాలని ఆలోచనలో ఉన్నామని మంత్రి తెలిపారు,ప్రజా సమస్యలు ఏమున్న మా దృష్టికి తీసుకురండి.. ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్న ప్రజల భాగస్వామ్యం అవసరం. నిర్లక్ష్యానికి గురవుతున్న వర్గాలు పేదల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు,ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.

## గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి 2,600 కోట్ల

ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి తెలిపారు,నూతనంగా నిర్మించ తలపెట్టిన గ్రామీణ రోడ్లు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేయడం తో పాటుగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి సీతక్క అధికారులను కోరారు, అలాగే రోడ్లు నిర్మాణాల అంచనాలు ఇష్టారీతిన కాకుండా అంచనా ప్రమాణాలు సక్రమంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు, అంతే కాకుండా పనులు సక్రమంగా పూర్తి చేయని గుత్తేదారులను బ్లాక్ లిస్ట్ లో పెట్టడం తో పాటు అధికారులపై చర్యలుంటాయని ఆమె తెలిపారు, రోడ్లు పనులు నాసిరకంగా ఉంటే చర్యలు తీసుకుంటామని వాటికి సంబంధించిన అధికారులు ఎన్ ఓ సి ఇస్తే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు, అలాగే రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు బాగు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అందులో భాగంగా 2 వేల 6 వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి సీతక్క తెలిపారు, అలాగే రాష్ట్రంలో రోడ్లు తో పాటు ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు,

## బీజేపీ దళిత కార్యకర్త నందురాజ్ నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలుసుకున్నారు. నందురాజ్ త్వరగా కోలువాలని ఆకాంక్షించారు. అనంతరరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు బరితెగించి దాడులకు తెగబడుతున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఇనుప రాడ్లు, రాళ్లు, గుడ్లు, కర్రలతో బిజెపి కార్యకర్తలపై దాడి చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గు చేటు. నిన్న జరిగిన ఘటనను చూస్తే....కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లు కన్పిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై బీజేపీ ఎప్పటి కప్పుడు నిలదీస్తుంటే ఓర్వలేక ఈ దాడులు చేయించినట్లు స్పష్టమవుతోంది. ప్రభుత్వాలు ప్రజల రక్షణ కోసం పనిచేయాలి. కాని, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగమే ఇటువంటి దాడులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం."అని ప్రశ్నించారు. "ప్రజల కోసం, దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలున్న పార్టీ బీజేపీ. కాంగ్రెస్ మూకల దాడులకు భయపడే ప్రసక్తే లేదు. మా కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు. మా కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ పునాదులుండవ్. అసలు కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని గుర్తుంచుకుంటే మంచిది. కాంగ్రెస్ నేతల దాడులకు, బెదిరింపులకు బీజేపీ లొంగదు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతాం. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం." అని పేర్కొన్నారు.

# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి..)

కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోదీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోదీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

### ఎన్‌డిఎను నమ్మి ప్రజలు పట్టం కట్టారు

ఏపీ ప్రజలు ఎన్‌డీఏను నమ్మారని అందుకే పట్టం కట్టారంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రైల్వే జోన్‌తో పాటూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విశాఖకు విచ్చేశారు. ఆయనకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలతో నింపితే అది పటిష్ట భారత్‌గా మారుతుందని, సదాశయంతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిస్తే.. అది స్వచ్ఛ భారత్ అవుతుందని తెలిపారు. సదుద్దేశం, సదాశయం ఉంటే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ప్రజలు ఏన్‌డీఏ ప్రభుత్వాన్ని నమ్మారని, అందుకే అండగా నిలబడ్డారని చెప్పారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ ఆశయమన్నారు. బలమైన భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని కొనియాడారు. మోదీ రాకతో ఏపీకి రూ.2.1 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, అలాగే 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు మోదీ అంటూ కొనియాడారు. గత ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనతో ఏపీలో అంధకారం నెలకొందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దార్శనికులంటూ పవన్ కళ్యాణ్ కొనియాడారు.

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోదీకి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2.08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి సంఘటన తన జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమెదటిసారిగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..' విశాఖ రైల్వేజోన్ కల సాకారమైంది. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. ఏడు రైల్వే ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపనలు చేసుకున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోంది. పూడిమడక దగ్గర ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ప్రజలకు దగ్గరైన వ్యక్తి మోదీ. మా కాంబినేషన్ ఎప్పటికీ ఉంటుంది. ప్రధానిగా మోదీ ఉంటారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ. దేశం కోసం పనిచేసే నాయకుడు మోదీ' అని చెప్పారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేసులు అసలు సమస్యే కాదు

(మొదటి పేజీ తరువాయి..)

**హైదరాబాద్,జనవరి8(ఆర్ఎన్ఎ):**

కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

# గాంధీ భవన్ లో పిసీసీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ మీటింగ్ సమావేశం



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ లో బుధ వారం నాడు ప్రారంభమైన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం ఈ సామావేశం ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి అధ్యక్షతన సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు 23 మంది సభ్యులు పాల్గొన్నారు, ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన నాయకులు పాల్గొన్నారు,

## ఫార్ములా ఈ కార్ రేసు కేసు
# ఏసీబీ దూకుడు

- నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు
- ఇడి విచారణలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డి




**హైదరాబాద్,జనవరి8( వెలుతురు):**

ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ బుధవాం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది.55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎందుకు నిధులు రిలీజ్ చేశారు..కేబినెట్ అప్రూవల్ లేకుండా నిధులు రిలీజ్ చేయవద్దని మీకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగా కేటీఆర్ ఆదేశాలు ఇచ్చినా .. ఆ రూల్స్‌ను ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కదా ?రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా .. బ్యాంక్ ఎలా నగదు బదిలీ చేసింది ?హెచ్ఎండీఏ పరిధిని మించి నగదు బదిలీ చేసింది.. మౌఖిక ఆదేశాలు కేవలం కేటీఆర్ మాత్రమే ఇచ్చారా లేక ఇంకా ఎవరైనా ఉన్నారా ?ఎఫ్ఈవోతో చేసుకున్న అగ్రిమెంట్ ఏంటి? అగ్రిమెంట్‌లోరాసుకున్న నిబంధనలు ఏంటి?గ్రీన్ కో స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడానికి కారణం ఏంటి ?ఒప్పందం ప్రకారం 2024 లో నిర్వహించాల్సిన రేస్ ఎందుకు నిర్వహించలేక పోయారు...?హెచ్ఎండీఏ కార్ రేసింగ్ కోసం కాకుండా .. ఇంకా వేటికైనా నిధులు రిలీజ్ చేశారా ?హెచ్ఎండీఏ నిర్ణయాల్లో చైర్మన్ పాత్ర ఏమైనా ఉంటుందా అంటూ ఇలా వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది .ఓవైపు ఏసీబీ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండగా.. మరోవైపు ఈడీ కార్యాలయంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ప్రధానంగా ఈ కార్ రేసులో హెచ్ఎమ్‌డీఏ పాత్ర స్వల్పంగా ఉన్నప్పటికీ స్పాన్సర్స్ చెల్లించాల్సిన డబ్బును హెచ్ఎండీఏ ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.

# కేటీఆర్ లంచ్‌మోషన్ పిటిషన్‌కు కోర్టు అనుమతి

**హైదరాబాద్, జనవరి 8 ( వెలుతురు):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతినిచ్చింది. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఈ నెల 9వ తేదీన విచారణకు రావాలని ఏసీబీ నిన్న నోటీసులు పంపించింది. అయితే ఈ విచారణకు లాయర్లతో హాజరయ్యేందుకు అనుమతించాలని కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని తెలిపింది. కాగా, ఫార్ములా ఈ–కార్ రేస్‌పై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టాలని కోరితే ముఖ్యమంత్రి ఎందుకు పారిపోయారని, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. ఆయ న జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో మీడియా సమక్షంలో చర్చ పెడితే తాను రెడీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ తర్వాత ఏసీబీ విచారణకైనా, ఈడీ విచారణకైనా సిద్ధమేని స్పష్టంచేశారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని, తనపై మోపిన అక్రమ కేసులపై న్యాయస్థానాల్లోనే కొట్లాడుతామని తేల్చిచెప్పారు. ఈ కేసులు ఆరంభం మాత్రమేనని, నాలుగేండ్లలో ఇంకా ఎన్ని కేసులు పెట్టినా ఎదురొంటామని, దేశానికి రక్షణ కవచంలా న్యాయ వ్యవస్థ ఉన్నదని పేర్కొన్నారు. 'నిజాయితీకి ధైర్యం ఎకువ.. రోషంగల్ల తెలంగాణ బిడ్డగా ఏ విచారణనైనా ఎదురొనేందుకు సిద్ధం' అని చెప్పారు. లాయర్లతో విచారణకు బుధవారం హైకోర్టు అనుమతిస్తే 9న ఏసీబీ విచారణకు లాయర్లతో వెళ్తానని తెలిపారు. 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని, వారు ఏమడిగినా సమాధానం చెప్తానని, దాపరికం లేదు.. దాయాల్సిందేమీ లేదని వెల్లడించారు.

# షేక్ పేట్ ఎమ్మార్వో కార్యాలయం ను తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)


**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**



షేక్ పెట్ ఎమ్మార్వో కార్యాలయాన్ని బుధ వారం ఆకస్మిక తనిఖీలు చేసిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది హాజరు తదితర రిజిస్టర్ లను ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్పరిశీలించారు. కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ అప్లికేషన్ లను పరిశీలించారు. ప్రజా పాలన అప్లికేషన్ లు .ఆన్లైన్ లో వచ్చిన టెక్నికల్ మిస్టిక్స్ పై మంత్రి పొన్నం ఆరా తీశారు ,ప్రజా పాలన ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని సర్వే ,కేటాయింపు పారదర్శకంగా జరగాలని ఆదేశించారు.ఇన్ వార్డు ,ఔట్ వార్డు రిజిస్టర్ సరిగా లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు,పెండింగ్ లో ఉన్న రికార్డులు క్లియర్ చేయాలని సూచించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎమ్మార్వో ను మంత్రి పొన్నం ఆదేశించారు,రెవిన్యూ పరంగా షేక్ పెట్ ఎమర్వో







కార్యాలయానికి 90 మార్కులు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకుపోగా 100 మార్కులు వచ్చేలా పని చేయాల్ని సూచించారు.ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భవనాన్ని అంగన్ వాడి లేదంటే ఇతర అవసరాల కోసం ఉపయోగించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, ఎమ్మార్వో అనితా రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు, అదేవిధంగా గోల్కొండ లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలురు -1 పాఠశాలలను ఆకస్మిక తనిఖీలను హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారు,విద్యార్థులతో కలిసి బోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తమకి డైట్ చార్జీలు పెంచిన తరువాత నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు,కామన్ డైట్ మెనూ ను అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.విద్యార్థులకు అందించే మెనూ లో ఇబ్బందులు తలెత్తితే చర్యలు తప్పవని మంత్రి ప్రభాకర్ హెచ్చరించారు.విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు , ట్రంక్ బాక్స్ , ట్రాక్స్ తదితర వస్తువులు అన్ని వచ్చాయా అని ఆరా తీశారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రత్యేక స్టడీ హౌర్స్, స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని మంత్రి సూచించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో హైదరాబాద్ జిల్లా మంచి ప్రదర్శన కనబర్చాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురషెట్టి, కార్వాన్ ఎమ్మెల్యే కైసర్ మోహినుద్దిన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడీకి కాంగ్రెస్ పావులు : హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 8 ( వెలుతురు):**



ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్) పేరిట 15 వేల కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పైన నాడు అడ్డగోలుగా విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అసలు రంగు బయటపెట్టిందని విమర్శించారు. "డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు దండుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తా"మని గతంలో కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల నుంచి సొమ్మును దండుకునే కార్యక్రమానికి తెర లేపడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ త్వరలో పుంజుకుంటుందని స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించడం అంటే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందనే కదా అర్థమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైందని మేం ముందు నుంచే చెప్తుంటే బుకాయిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దాడులు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. దారి తప్పిన పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేయండని సూచించారు.

# గ్రామీణాభివృద్ధి , శిశు సంక్షేమశాఖ పై ప్రత్యేక సమావేశం

- సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క లు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:**

డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం శాఖలకు సంబంధించి పలు అంశాల పైన ఆయా శాఖల ఉన్నతాధికారులతో ప్రీ బడ్జెట్ సమీక్ష సమావేశం బుధ వారం నిర్వహించారు,ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటుగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు.

# ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఐటి దాడులు

- రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు

**హైదరాబాద్,జనవరి8( వెలుతురు):**





ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్ర, తెలంగాణలో సుమారు 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌లో నాలుగు చోట్ల తనిఖీలు జరుగుతుండగా.. ఆంధ్రాలో ఎనిమిది చోట్ల సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఇళ్లతో పాటు మైన్స్ యజమానులకు చెందిన ఇళ్లల్లోనూ, కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది. భువనేశ్వర్‌లో అరెస్ట్ అయిన హన్సిత , అనిల్ కుమార్ మహంతి కేసులో సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ పీకే మిశ్రకు అల్లుడు, కూతురు అని చెప్పుకుంటూ హన్సిత, అనిల్ వసూళ్లకు పాల్పడ్డారు. మొత్తం 12 ప్రాంతాల నుంచి రూ.100 కోట్లకుపైగా వీరుఇద్దరు వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ పేరుని వాడుకున్న హన్సిత, అనిల్.. ప్రభుత్వంలో పనులు చేయిస్తామంటూ పలు కంపెనీల నుంచి డబ్బులు వసూలు చేశారు. రెండు రోజుల క్రితం భువనేశ్వర్‌లో హన్సిత, అనిల్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా వీరి నుంచి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. హన్సిత, అనిల్ ఇచ్చిన సమాచారంతో 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపడుతోంది. హైదరాబాద్, ఆంధ్ర, భువనేశ్వర్, ఢిల్లీ, ఝార్ఖండ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. వసూళ్లు చేసిన డబ్బులతో హన్సిత, అనిల్ లగ్జరీ లైఫ్‌ను ఎంజాయ్ చేసినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. లగ్జరీ కార్లు , అధునాతన విల్లాలతో పాటు లైఫ్‌ను ఎంజాయ్ చేశారు హన్సిత, అనిల్. ఇన్కమ్ టాక్స్ లేకుండా చేస్తానంటూ కంపెనీల నుంచి వసూల్లో పాల్పడ్డారు వీరిద్దరు. టాక్స్ ఎగ్గొట్టేందుకు హన్సిత, అనిల్‌లకు కంపెనీలు పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగానే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ఈ ఇద్దరికి ముడుపులు ముట్టజెప్పినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆంధ్ర, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పలు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. ఎవరెవరైతే ఈ జంటకు లంచాలో అప్పజెప్పారో వారి ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కాగా.. ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కూతురు, అల్లుడినంటూ హన్సిత, అనిల్‌ను భారీగా డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారు. ముఖ్యంగా మైనింగ్, నిర్మాణ రంగాల్లో ఉన్న ధనవంతులను టా÷–గ్గ్÷ట్ చేస్తూ ప్రభుత్వ టెండర్లు ఇప్పిస్తామని నమ్మించేవారు.

అందుకు సంబంధించిన ఫోటోలు, ఫేక్ సంబంధాలను చూపించి బాధితుల నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేశారు. ఈ క్రమంలో మోసానికి గురైన ఓ గనుల వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుతో రీయల్ బంటి, బబ్లీ కేసు వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన భువనేశ్వర పోలీసులు దర్యాప్తు చేపట్టగా... ఈ దంపతులకు సంబంధించి అనేక విషయాలు బయటపడ్డాయి. చాలా మంది వద్ద నుంచి కోట్ల రూపాయలు మోసం చేసినట్లు ఆధారాలు లభించాయి. వీరి భారిన పడి మోసపోయిన వారు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్న పోలీసులు కోరారు.

## సంపాదకీయం..

# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ !

పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేవాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ద అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిరద్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం. ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

# నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

- **ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం**
- **కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం**




**న్యూఢిల్లీ, జనవరి 8 ( వెలుతురు):**
ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం, పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు. ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయ త్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.

# భారత భూభాగం ఆక్రమణ

- **బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్‌ఎఫ్**




**న్యూఢిల్లీ,జనవరి 8 ( వెలుతురు):**
భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్‌ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్‌ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్‌ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్‌ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్‌ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్‌ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్‌ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్‌ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.



# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

- **పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం**
- **మహాకుంభమేళాలలో తిరుమల నమూనా ఆలయం**

**తిరుమల,జనవరి 8 ( వెలుతురు):**
తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజులపాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు.
మహాకుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9 న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్ లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిఛ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు. మూడు వేలమందితో వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.



## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**
కూకట్పల్లికి చెందిన కట్లా వెంకన్న ఆహ్వానం మేరకు బుధవారం వివేకానంద నగర్ కాలనిలో నిర్వహించిన వారి నూతన గృహప్రవేశ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూజ కార్యక్రమంలో పాల్గొని వెంకన్న వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులను అందరినీ ఎంతో ఆప్యాయతగా పలకరించారు.

## సమాజ సేవకు కృషి చేయాలి

### - గొట్టిముక్కల



**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**
సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, కలిసి కట్టుగా ఉండి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రముఖ సంఘ సేవకులు, సీనియర్ రాజకీయ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధి సొసైటీ సభ్యులు శ్రీగిరి సుధాకర్ పుట్టినరోజు వేడుకలు కాలనీ సభ్యులు వెంకట్ రావు, పురేందర్ రెడ్డీ, రామ్ చందర్ రావు, వెంకటేశ్వర్ రావుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేసేందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, కాలనీ సభ్యులు ఎల్లప్పుడూ కలసి మెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ రెడ్డీ, సూర్య నారాయణ, శ్రీధర్, కార్తీక్ రావు, రవి కిరణ్, వివేకానంద రెడ్డీ, శ్రీనివాస్ రెడ్డీ, కిషోర్, శ్రీనివాస్ రావు, మహేందర్, సుధాకర్ రావు, రాజు, సాయి పృథ్వి, ఆకాష్, నందు, భార్గవ్, అనిల్, రుత్విక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

- **రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు కృతజ్ఞతలు - గంగుల అంజలి యాదవ్...**

**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**



నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలి గా నియమించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు లకు గంగుల అంజలి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఇదే స్థాయిలో తాము కష్టపడి చేస్తామని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.

## సిపిఐ పార్టీ సభ్యత్వం స్వీకరించిన విద్యార్థి సంఘం నాయకులు



**వెలుతురు. అబ్దుల్లా పూర్ మెట్, జనవరి 8:**
ఏఐఎస్ఎఫ్ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి బుధ వారం ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా సిపిఐ పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు , ఈ సభ్యత్వ కార్యక్రమం ను సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు , ఈ కార్యక్రమంలో అబ్దుల్లా పూర్ మెట్ మండల ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులురంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మండలం అధ్యక్షులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# బాలానగర్ అభివృద్ధే మాకు ముఖ్యం...

### - యుగంధర్ రెడ్డి...

**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**
నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ,కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు. సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య , డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్, ముక్తార్ అహ్మద్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, రవిగౌడ్, కుమార్, సదాగౌడ్ వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు... విజేతలకు బహుమతులు...



**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**
సంక్రాంతి పర్వదినం సందర్భంగా కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో 4వ ఫేస్ లోని షటిల్ కోర్టు గ్రౌండ్ లో బుధవారం ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ముగ్గుల పోటీలకు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో 120 మంది మహిళలు పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేశారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి దీపిక 5 వేలు, రెండవ బహుమతి శిరీష 4 వేలు, మూడో బహుమతి రేణుక 3 వేలు, నాలుగో బహుమతి రాజేశ్వరి 2 వేలు, ఐదవ బహుమతి లక్ష్మి లకు వెయ్యి రూపాయల నగదును అందజేశారు. వారితోపాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు గిఫ్ట్ బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పోటీలలో ముగ్గులు వేసేందుకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం చాలా అభినందనీయం అన్నారు. మహిళలలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చింతల చెరువుపై హైడ్రా ఫోకస్



**మేడిపల్లి, వెలుతురు:**
ప్రభుత్వ భూముల పరిరక్షణకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా బోడుప్పల్ కార్పొరేషన్ లో ఫోకస్ పెంచింది. హైడ్రా కమీషనర్ ఎవీ రంగానథ్ బుధవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చింతల చెరువు దిగువ భాగంలో చేపట్టిన బహుళ అంతస్తుల భవనాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు చింతల చెరువు కట్టను కబ్జా చేసి చేపట్టిన బహుళ అంతస్తుల భవనం నిర్మాణం గురించి వివరించారు.

అనంతరం బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ చింతల చెరువు కట్టను అనుకోని ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా గత పాలక పార్టీలో పెద్దమనిషిగా చెలామణి అయిన మాజీ ఎమ్మెల్యే చెరువు స్థలంతో పాటు, పార్క్ కు కేటాయించిన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించాడని దాంతో చెరువు దిగువ భాగాన ఉన్న కాలనీ వాసులు తీవ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. హైడ్రా కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువు స్థలం,పార్క్ స్థలం కబ్జాకు గురైనట్లు మాకు ఫిర్యాదులు వచ్చాయి దీనిపై అన్ని శాఖల అధికారులతో సంయుక్త విచారణ జరిపి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, కొత్త విక్రం గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా రత్న ఎక్సెన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ ఎలమంచిలి వరుణ్ కుమార్..

**కూకట్ పల్లి జనవరి 8 వెలుతురు:**
ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూ యార్క్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా రత్న ఎక్సెన్స్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని డాక్టర్ ఎలమంచిలి వరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటికే 100 అవార్డులు తీసుకోవడంతో పాటు గ్రాడ్యుయేషన్ 2025 వారు నిర్వహించిన కార్యక్రమానికి తనను ఆహ్వానించడం హర్షనీయమని అన్నారు. తెలుగు రాష్ట్రంలో అవార్డులు తో పాటు నంది అవార్డు, ఇండియన్ ఐకాన్ అవార్డుతో పాటు ఎన్నో సొంతం చేసుకున్న ఆత్మీయ సోదరులకీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. నా సేవలు గుర్తించి ఎన్నో ఎన్జీవో సంస్థలతో పనిచేస్తూ వారి మన్ననలను పొందడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సేవ అభిమానం ఎన్నటికీ మరవలేనివి అని మునుముందు కూడా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూ యార్క్ , ఫౌండర్ అండ్ చైర్మన్డాక్టర్ ఎం వి ప్రసాద్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌లో గొడ్డుకారం బాధాకరం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 8 ( వెలుతురు):**
మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని హాస్టల్‌లో విద్యార్థినులకు బ్రేక్‌ఫాస్ట్‌కు బదులు గొడ్డుకారం అన్నం పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం కింద ఉప్పు, కారం, బియ్యం.. ఈ అమానవీయ పరిస్థితిపై స్పందించగల జాతీయ లేదా ప్రాంతీయ మీడియాకు ఈ శీర్షికను సూచిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. హాస్టల్ విద్యార్థినులకు గొడ్డు కారంతో భోజనం పెట్టడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ 2019లో ఆమె చేసిన ప్రకటనను గుర్తు చేసుకుని తెలంగాణ విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు. లేదా యూపీలో జరిగినప్పుడే దీన్ని జాతీయ సమస్యగా పరిగణిస్తారా? వేరే రాష్ట్రంలో జరిగిన అలాగే చూస్తారా అని నిలదీశారు.

ఇది తెలంగాణ కాబట్టి ఉప్పు మాత్రమే కాకుండా.. ఉప్పుతో పాటు కారం కూడా ఉండటంతో వార్తకు స్పైసీనెస్ తగ్గిందా? లేదా సమస్య తీవ్రత తగ్గిందని భావిస్తున్నారా అని ప్రశ్నించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయం తో పని చేయాలి

## - ఎంపీ ఈటల రాజేందర్




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ "దిశ" సమావేశాన్ని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ చైర్మన్ హెూదాలో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్ పొట్రు,ఎమ్మెల్యేలు మల్లారెడ్డి,అరికెపూడి గాంధి ,వివేకానంద ,లక్ష్మారెడ్డి లతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. దిశ



మీటింగ్ అనంతరం మీడియాతో ఈటల రాజేందర్ మాట్లాడారు,అభివృద్ధి పనులు, సంక్షేమ పనులలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం మీద వివిధ శాఖల వారీగా సుదీర్ఘంగా ఎమ్మెల్యేలు, అధికారులతో చర్చించామన్నారు,సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు,గతంలో మంత్రుల అధ్యక్షతన డీఆర్సీ సమావేశాలు జరిగేవి. ఈ ప్రభుత్వంలో జరగడం లేదు. వెంటనే వాటిని పునరుద్ధరించాలని ఈటల డిమాండ్ చేశారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహించే అనేక పథకాలుంటాయని రోడ్లు, NHRM, మధ్యాహ్న భోజనం పథకం లో 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన పేర్కొంటూ ఉపాధి హామీ పథకంలో 90 శాతం నిధులు కేంద్రం, 10 శాతం నిధులు రాష్ట్రం ఇస్తుందని ఎంపీ రాజేందర్ తెలిపారు, ప్రధాన మంత్రి మోదీ పాలనలో– స్వతంత్రం వచ్చినప్పటి నుండి మన రాష్ట్రంలో ఎన్ని కిలోమీటర్ల నేషనల్ హైవేలు వేశారో అంతకంటే ఎక్కువ ఈ పదేళ్లలో నిర్మించారని ఎంపీ చెప్పారు, రైల్వే లో గణనీయమైన అభివృద్ధి చేశారని 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తిచేశార న్నారు, తెలంగాణ లో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నారు. చర్లపల్లి టెర్మినల్ 430 కోట్లతో నిర్మించారు. 2 వేల కోట్లతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నా రు. గతంలో కాకుండా RUB, ROB లకు వంద శాతం నిధులు కేంద్రమే ఇస్తుందని ఎంపీ రాజేందర్ తెలిపారు, నిరుద్యోగ సమస్య తీర్చడానికే 4 లక్షల కోట్లు బడ్జెట్ లో పెట్టారు. విశ్వకర్మ పథకానికి వందశాతం నిధులు కేంద్రం అందిస్తుంది. ఫిషరీస్ లో అనేక పథకాలు కేంద్రం తీసుకు వచ్చింది. ఈ ఎంపీ నియోజకవర్గం పరిధిలో ఉన్న స్కూల్స్ హాస్టల్స్ హాస్పిటల్స్ నిర్వహణపై చర్చ జరిగిందని ఎంపీ తెలిపారు, అలాగే ఇలాంటి సమావేశాల్లోనే దీర్ఘకాలిక సమస్య లు పరిష్కారం అవుతాయనిమల్కాజిగిరి జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కేంద్రం నిధులు తీసుకు రావడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని ఈటల చెప్పారు, పథకాల విషయంలో ప్రజలకు అధికారులు అవగాహన కల్పించడం, చైతన్య పరచడం చేయాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలనే అమలు చేయడం లేదు

## ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 08:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని ఈ సంవత్సర కాలంలో ఏ ఒక్కటి అమలు చేయలేదని వీటిని వెంటనే అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.. బుధవారం రోజున కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు తో కలిసి కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. మా ప్రభుత్వ హయాంలో వృత్తి పన్ను రద్దు చేశాం, ఎక్సి గ్రేషియా ఐదు లక్షలు, పెన్షన్ 2 వేలకు పెంచాం. నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ ఏర్పాటు చేసాం. నందనంలో 8 కోట్ల తో నీరా ఉత్పత్తుల కేంద్రం నిర్మించాం, వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు మా హయాంలోని తయారు చేపించాం. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి తక్షణమే ఆర్థిక సహకారం అందించాం. సర్వాయి పాపన్న జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాం. ట్యాంక్ బండ్ పై విగ్రహం నెలకొల్పడానికి జీవో జారీ చేసాం. లిక్కర్ షాప్ లలో 10 శాతం రిజర్వేషన్స్ కల్పించాం. కోకాపేటలో కోట్లాది రూపాయలు విలువచేసే భూమిని గౌడ ఆత్మగౌరభవనం కు కేటాయించాం, కల్లు షాపులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, గనగాని మల్లేశం గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీతోనే తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవం

## - తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్..



**వెలుతురు, సిటీ కల్చరల్ : ?**

టీడీపీతోనే రాష్ట్రానికి పూర్వ వైభ వం వస్తుందని తెలంగాణ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె.దశరథ్ అన్నారు. తెలుగు తెరపై మకుటం లేని మహా రాజుగా వెలుగొందిన ఎన్టీఆర్....తెలుగువా రి ఆత్మగౌరవ నినాదంతో 1982 మార్చి 29న పార్టీని స్థాపించి... తొ మ్మిది నెలల్లోనే 1983 జనవరి 9న ప్రమాణ స్వీకారం చేసి అధికారంలో కి తీసుకొచ్చి సంచలనం సృష్టించార ని ఆయన వ్యాఖ్యానించారు. టీడీ పీ 42వ అధికారిక దినోత్సవం సంద ర్భంగా నల్లకుంటలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ తో కలిసి దశరథ్ మాట్లాడారు. సినిమాల్లో తన నటన ద్వారా అశేష అభిమా నులను సంపాదించుకున్న నంద మూరి తారక రామారావు మార్చి 29వ తేదీ తెలుగుదేశం పేరుతో రాజకీయ పార్టీని స్థాపిం చారని అన్నారు. స్వాతంత్ర్యం అనంత రం నుంచి రాష్ట్రంలో దేశంలో అ ధికారాన్ని అప్రతిహతంగా సాగిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీకి గడ్డు రోజులు ప్రారంభమై, పదేపదే సీఎంలను మారుస్తూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఈ ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరిద్దాం" అనే నినాదంతో ఎన్టీ రామారావు ప్రజల్లోకి వెళ్లి, అప్పటివరకు వేళ్ళూ నుకుని ఉన్న కాంగ్రెస్ వటవృక్షం కూలిందన్నారు. కేవలం 9 నెలల స్వల్ప వ్యవధిలో ప్రచారం సాగిం చిన ఎన్టీ రామారావు 202 సీట్లు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీని మొ దటిసారి ప్రతిపక్షంలోకి నెట్టేశారని గుర్తుచేసుకున్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన టిడిపి పార్టీకి నేడు సభ్యత్వాలు నమోదు చరిత్రలో సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. అదే స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో జర గనున్న స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాదు నగరంలో టిడిపి హాయంలో చేసిన అభివృద్ధి పనులే నేడు టిడిపి గెలుపు లక్ష్యంగా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండే విధంగా చేసిన ఘనత మర్చిపో లేనిదని పేర్గొన్నారు.

# అమీర్ పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 8:** హైదరాబాద్ అమీర్ పేట్ సి హెచ్ సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు, ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు , రోగులు ,రోగుల బంధువులతో వారి సమస్యలు అడిగి మంత్రి పొన్నం తెలుసుకున్నారు, అనంతరం హాస్పిటల్ కు ప్రతిరోజూ వస్తున్న ఒపీ లు ఎన్ని , ఎమర్జెన్సీ కేసులు ఎన్ని , ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతులు ఎన్ని తదితర వాటిపై హాస్పిటల్ సుపరిండెంట్ ను అడిగి మంత్రి ప్రభాకర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు,గైనకాలాజీ విభాగాన్ని పరిశీలించి ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు విశ్వాసం కల్పించేలా పని చేయాలని వైద్యులకు మంత్రి సూచించారు, చిన్న పిల్లలకు మందులు ఇచ్చే గది ఫార్మా రూం ,ల్యాబ్ లను పరిశీలించీ మెడికల్ ఒపి ల విభాగాలను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు, అలాగే వైద్య సిబ్బంది ద్వారా బీపీ చెకప్ ను మంత్రి ప్రభాకర్ చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,వైద్య ఆరోగ్యశాఖ , పోలీస్ అధికారులు పాల్గొన్నారు,

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని దర్శించుకున్న కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప మనవడు



**శంకర్‌పల్లి వెలుతురు జనవరి 8**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప మనవడు అమేయ గ్రెగ్ గ్రూప్ అధినేత నిఖిల్ చంద్ర ముళ్ళపూడి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివప్రసాద్ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సీఎం మనువడిని సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నిఖిల్ చంద్ర మాట్లాడుతూ వెయ్యి ఏండ్ల క్రితం నాటి శివాలయంలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో వై.టీ చౌదరి, సినీ నటి కారుణ్య చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యుడు హన్మంతు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిసి గురుకులాల క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 08:** బుధవారం రోజున PRGTA రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయుల ఏకైక గొంతుకైనా PRGTA సంఘం బిసి గురుకులాల క్యాలెండర్ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ గారిచే ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో PRGTA జాయింట్ సెక్రెటరీ ఉప్పు అశోక్, నిర్మలానందం, PRGTA బీసీ గురుకులాల అధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్, సోషల్ వెల్ఫేర్ గురుకులాల వైస్ ప్రెసిడెంట్ బి.రాజు మైనారిటీ గురుకులాల ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి పాల్గొనడం జరిగింది




# డిసీజ్ పై నేషనల్ వర్క్ షాప్

- షామీర్ పేట్ లో రెండు రోజుల వర్క్ షాప్
- దేశంలోని 150 ప్రతినిధుల హాజరు



**వెలుతురు, హైదరాబాద్, జనవరి 8:** నేషనల్ వర్క్ షాప్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ పైన లియోనా రిసార్ట్ షమీర్పేట్ లో బుధ, గురువారాల్లో జరుగుతున్నది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 150 ప్రతినిధులు పాల్గొంటున్నారు. వివిధ రాష్ట్రాల హెల్త్ సెక్రెటరీస్ ,NHM మిషన్ డైరెక్టర్స్ ,ఐఏఎస్ ఆఫీసర్స్ ,స్టేట్ నోడల్ ఆఫీసర్స్ ఎన్సీడీ ,GOI,&NHSRC ప్రతినిధులు ,కన్సల్టెంట్స్, ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొంటున్నారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా బుధ వారం హైదరాబాద్ జిల్లాలోని యూపీహెచ్సీ తిలక్ నగర్ ,& బస్తీ దవాఖానా తిలక్ నగర్ ను, నిమ్స్ హాస్పటల్ మరియు ప్రభుత్వ ఆసుపత్రికి కింగ్ కోటి, తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ రెండు బృందాలు సందర్శించాయి. ప్రజలకు అందుతున్న సేవలు , నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ నియంత్రణ కోసం ప్రజలకు అందుతున్న సేవలు గురించి సందర్శనలో ఆ కేంద్రాలలో వైద్యాధికారులను, సిబ్బందిని, రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న మేలైన సేవల గురించి ప్రతినిధుల బృందాము డీఆర్.వెంకటి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం అధికారులను,షాప్స్ ను, వైద్యులను, మరియు సిబ్బందిని అభినందించి ప్రశంసించారు.





## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారిని సి. రమణి



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 08:** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను యాదాద్రి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని సి. రమణి ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణ శాతం సంబంధించిన రిజిస్టర్ లను ఆరా తీశారు. ఉత్తీర్ణత శాతం పెంచాలని తగు సలహాలు ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా విద్యాబోధన అందించాలన్నారు . విద్యార్థిని విద్యార్థుల తో మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి అన్నారు. ఇంటర్ పరీక్షలలో కళాశాల మొదటి ర్యాంకులో ముందుండాలని విద్యార్థులకు , ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, కళాశాల ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

## గోపా జనగాం జిల్లా నూతన కమిటీ ఆత్మీయ సన్మానం





**జనగాం జిల్లా వెలుతురు జనవరి 08:** గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోపా ) జనగాం జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం, ఆత్మీయ వనభోజనాలు, క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం చాలా అట్టహాసంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ గోపా జనగాం జిల్లా కమిటీ అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో గోపాను తీసుకుని వెళ్లడాన్ని అభినందిస్తూ, మహిళలను కూడా కమిటీ సభ్యులుగా తీసుకుని వారిద్వారా మహిళా సభ్యులను కూడా ఎక్కువ మొత్తంలో గోపాలోకి సభ్యులుగా తీసుకుని రావాలని సూచించడం జరిగినది. మరియు నూతన కమిటీని అభినందిస్తూనే త్వరలో మరో 2000 నూతన సభ్యులను చేర్చుకొనడానికి ప్రతీ ఒక్కరూ ఒకరికి ఒకరు సహకరించుకొంటు గోపా అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసి కమీషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి గౌడ్ మరియు రాష్ట్ర గోపా కమిటీ తరఫున ప్రధాన కార్యదర్శి గొడిశాల వెంకట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, కుర్రెముల యాదగిరి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి మాదు సైదులు గౌడ్, సభ్యులు అందే వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర సలహాదారు సత్తిగళ్ల రాములు గౌడ్, పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తుంది..

- దాడులు, దౌర్జన్యాలు చేసిన బి ఆర్ ఎస్ ను బొంద పెట్టారు.. కాంగ్రెస్ కు అదే గతి పడుతుంది .
- బిజెపి స్టేట్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము...
- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...

**కరీంనగర్ వెలుతురు జనవరి 08:**



తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్లు ఏలిన బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని ఏలిన బి ఆర్ ఎస్ ను ప్రజలు బొంద పెట్టారని, దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ కూడా అదే గతి పడుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు రాళ్లు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు పిసిసి మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి జరిగిన దాడులపై సమాధానం చెప్పాలని , లేకపోతే వారి ప్రోత్బలంతోనే ఈ దాడులు జరిగాయని భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికావన్నారు.

# బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసన తెలిపిన సంస్థాన్ నారాయణపురం మండల బీజేపీ, బిజెవైఎం

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 08:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీజేపీ, బిజెవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ గుండాలు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం పైన చేసిన దాడికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం చేసి రాస్తా రోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయపార్టీ కి నిరసన తెలిపే హక్కు ఉంటుంది.కానీ దాడులు చేసే విష సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచి పోషిస్తున్నారు.హైదారాబాద్ నాంపల్లి లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయమైన డా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవనం పైన బీజేపీ నాయకులు,



కార్యకర్తల పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల్లగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.దేశ వ్యాప్తంగా బీజేపీ



కార్యకర్తలు దాడులు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికి వెళ్తారు. గాంధేయ వాదులం అంటూ హింసను ప్రోత్సహిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీ పార్టీకి క్షమాపణలు తెలపాలి అని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ ను దహనం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నరసింహా గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్ , గడ్డం స్వామి,జక్కార్తి బిక్షపతి,ఉష్కాగుల గిరిబాబు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఆతుకూరి రాములు, ఎలిజాల శ్రీను, కొర్ర నరేందర్,భూస శ్రీను, కట్కూరి వెంకటేష్, బద్దం యాదయ్య, ఆత్కూరు యాదగిరి , ఇంద్రసేనారెడ్డి ,గుండా మల్లేష్ నవీన్ చారి,శ్రీకాంత్,చక్రి,సురేందర్ ,శంకర్ ,హతీరం ,మంజునాథ్, కోగురు శ్రవణ్ కుమార్ ,నాగరాజు, వీరమల్ల శ్రీను, ఉప్పల నరేష్, బోడ శివ, జగన్ ,రాజు ,సాయిరాం, బద్దం కిరణ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మార్చిలో జరుగనున్న నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలి

## - జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు జనవరి 08:** మార్చిలో జరగనున్న నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించిన పీఆర్టీయు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి, యుటిఎఫ్ నుండి నర్సిరెడ్డి, టిపిఆర్టియు నుండి హర్షవర్ధన్ రెడ్డిల అభ్యర్థిత్వాలను మార్చాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్య వైఖరి సంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.అసమానతలు లేని సమాజం కొరకు పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరం అన్నారు.ఆయా సంఘాల్లో 80 శాతం బడుగు బలహీన వర్గాల కు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్ కేటాయించ కుండా తమ వారినే ప్రకటించు కోవడం సంఘాల నియంతృత్వానికి నిదర్శనం అన్నారు.తమ సంఘం సామాజిక దృక్పధం తో పని చేస్తాయని చెప్పుకునే సంఘాలు వరుసగా అగ్ర వర్ణాల కే అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయ లోకాన్ని మోసం చేయడమే అన్నారు.వారి ఆధిపత్య వైఖరి బట్ట బయలు



అయిందన్నారు.బడుగు బలహీవర్గాలకు చెందిన ఉపాధ్యాయు లు బయటికి వచ్చి బీసీ అభ్యర్థి నీ పోటీలో నిలిపి సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ బీసీ యువజన సంఘం నాయకులు ధోనేటి శేఖర్ రాంబాబు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం లో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏ.సి.పి. మధుసూదన్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 08:** నారాయణపురం మండల కేంద్రంలోని మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎస్.ఎన్.పి.ఎల్ సీజన్ 4 పోటీలను చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ రాములు ప్రారంభించారు. ఆటలతో ఆరోగ్యం తో పాటు, మానసిక ఉల్లాసం, నేటి ఉరుకుల పరుగులు జీవితంలో ఆటలు భాగం కావాలి. ఆటలతో పోటీతత్వం, నాయకత్వం లక్షణాలు పెరుగుతాయి అని ACP గారు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ స్పాన్సర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహా,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేంచందర్ రెడ్డి, వాంకొడుతు బుజ్జి, మాజీ జడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి వెంకటేష్ గౌడ్, కారంతోతు బిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, మన్నే నర్సిరెడ్డి, మునగాల రమణ రెడ్డి, దోనూరి జైపాల్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కోన్ రెడ్డి నర్సింహా, బానోతు కిషన్, ఉప్పల కృష్ణ, ముద్దంగుల శ్రీను, జక్కిడి చంద్రారెడ్డి, SK. షబ్బీర్ అలీ వెనుముల శంకర్ రెడ్డి,S N PL వ్యవస్థాప అధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఆర్గనైజర్స్ కొండ శ్రీకాంత్ గౌడ్, విడం సాయికుమార్, మిర్యాల శ్రీహరి, పల్లె ఆనంద్, పెద్దగోని రాజు,కొండ నవీన్ రాసామళ్ళ సంపత్, శికిలామెట్ల శివ, కొప్పు రామకృష్ణ,ఈసం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టి మోర్చా నేతలు..

## అడ్డుకున్న పోలీసులు... ఎస్టి మోర్చ నేతల అరెస్ట్....

- కాంగ్రెస్ రౌడీయిజం చేస్తే మా తడాఖా చూపెడతాం...
- ఎస్ టి మోర్చా నేతలు శ్రీకాంత్ నాయక్ , కట్ట రాజ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు జనవరి 08:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడఖా కూడా



చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ అడ్రస్ కూడా ఉండదు

## బిజెపి రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాస్ హెచ్చరిక

**వెలుతురు నల్లగొండ జిల్లా న్యూస్ జనవరి 08:** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు విచక్షణ రహితంగా రాళ్లతో దాడి చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ప్రజలలో ఉన్న వ్యతిరేకతను ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఎండగడుతుంటే చూస్తూ ఊరుకోలేక బిజెపి నాయకులపై దౌర్జన్యాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని బిజెపి రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు దుయ్యబట్టారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ గూండాలకు ధైర్యం దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వెళ్దాం ప్రజల తీర్పుని స్వీకరిద్దాం ఆ ధైర్యం దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలలో పూర్తిగా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో విఫలమై ఎన్నికలను మరికొంత సమయము కాలయాపన చేయడానికి రాష్ట్రంలో అల్లకల్లోలను సృష్టించాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. దేవాలయం లాంటి బిజెపి కార్యాలయం పై కొంతమంది కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం అమానుషం రాష్ట్రంలో బిజెపి కార్యకర్తలు సిద్ధాంతాన్ని పక్కన పెట్టి మీలాగా దౌర్జన్యాలకు దిగితే కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క నాయకుడు కూడా ఇంట్లో నుంచి బయటికి వెళ్లలేరని మీ పార్టీ ఆఫీసులు అడ్రస్ కూడా దొరకవు అని ఆయన హెచ్చరించారు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా ముందు మీరు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నగరవేర్చండి ప్రజలలో మీ విశ్వాసం కోల్పోతున్నామని ఆ సహనానికి గురై ప్రజల మద్దతు పొందుతున్న బిజెపి పార్టీపై దాడి చేస్తారా బిజెపి గురించి మీకు ఏం తెలుసు బిజెపి గురించి తెలుసుకోవాలంటే ముందు మీ రేవంత్ రెడ్డి గారిని అడగండి అతనే చెప్తాడు బిజెపి పార్టీ అంటే ఏమిటో అని ఆయన ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను మీడియా ద్వారా హెచ్చరిక తెలియజేశారు.



# ఎన్నికల అసిస్టెంట్ కమిషనర్ ముందు నిరసన వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచుల సంఘం



**వెలుతురు, హైదరాబాద్, జనవరి 8:** తెలంగాణ రాష్ట్రస్థానిక సంస్థల ఎన్నికల అసిస్టెంట్ కమిషనర్ అశోక్ కుమార్ కు తెలంగాణ సర్పంచ్ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన తెలియ చేసింది , అనంతరం వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు, సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ,బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహిస్తే తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అడ్డుకుంటామని యాదయ్య గౌడ్ హెచ్చరించారు,ఈ పోరాటంలో నా ప్రాణాలు పోయినా పర్వాలేదు మా బిల్లులు మాకు చెల్లించాలి డబ్బులు అప్పులకు తెచ్చి అభివృద్ధి పనులు చేసాం వడ్డీలకు ఇచ్చిన వారితో వేధింపులు మొదలైనవని యాదయ్య గౌడ్ ఆరోపించారు. కొంత మంది సర్పంచుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నవి ,కొంతమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నా రు అయినా రాష్ట్ర ప్రభుత్వం మా పైన ఎందుకు కక్ష్య సాధింపు ఇది సరఅయిన పద్ధతి కాదు ,ప్రభుత్వం మా బిల్లులు చెల్లించి ఎన్నికలు నిర్వహించాలని గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని కులగణంకాలు పూర్తి అయిన తర్వాత రిజర్వేషన్లు నిర్వహించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామని యాదయ్య గౌడ్ తెలిపారు,ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య ఉపాధ్యక్షులు కేశబోయినా మల్లయ్య ,మేడబోయిన గణేష్ ,బిళ్ళం శారద షానబోయిన శ్రీనివాస్ పూర్ణ చందర్ గౌడ్ ,బట్కిర్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు,




# రంజోల్ రైతు వేదికలో రైతు అవగాహన సదస్సు

- పాల్గొన్న ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డి ప్రధాన శాస్త్ర వేత్తలు..కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు..
- మండల వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్..






**జహీరాబాద్ వెలుతురు జనవరి 08:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోగల రైతు వేధికలో బుధవారం కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల రాజేంద్ర నగర్ విద్యార్థుల చేత రైతు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత మూడు నెలలుగా గ్రామంలో ఉండి రైతులు చేపడుతున్న వ్యవసాయ కార్యక్రమాలను తెలుసుకొన్నామని కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డి ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ సుచిత్ర మాధవి, హరికాంత్, మోనికా, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త శైలజ, మండల వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు మోనికా, కరిష్మా, శ్రావ్య, త్రిశత, సురేఖ, రైతులు రాంరెడ్డి, భాస్కర చారి, శ్రీనివాసరెడ్డి, రాజు, ప్రతాపరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, జగన్, అమీర్, మహిపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 'సేవాలాల్ ఆలయ నిర్మాణానికి సహాయంగా 100 సంచులు సిమెంట్'...!

**తాండ పెద్దలకు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 08:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలంలో పిచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతి పరిధిలోని పిచేర్యాగడి కొత్త తాండలో నిర్మిస్తున్న భవాని మాత – సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ తన వంతు సహాయంగా బుధవారం రోజున కొత్త తాండ పెద్దలకు తన సొంత ఖర్చులతో 100 సిమెంట్ సంచులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త – పాత తాండ అనే బేధం లేకుండా అన్ని రకాల కార్యక్రమాల్లో సమాన ప్రాధన్యత కోసం ఇరు తాండల పెద్దలతో సమన్వయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అనంతరం తాండ వాసులు మాట్లాడుతూ.. గతంలో భవాని మాత – సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి వంద సంచులు సిమెంట్ ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారం మా తాండ వాసులకు వంద సిమెంట్ సంచులు ఇవ్వడం సంతోషకరమైన విషయం అని ఈ సందర్భంగా రాథోడ్ వినోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తాండా వాసులు తదితరులు పాల్గొన్నారు.





# నలుగురు పేకాటరాయుళ్ళ అరెస్టు...

- రూ. 6500, 5 సెల్‌ఫోన్‌లు, 7 బైక్ లు సీజ్...
- కోహిర్ ఎస్ ఐ సతీష్ వెల్లడి...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 08:** సంగారెడ్డి జిల్లా కోహిర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడిగార్పల్లి గ్రామ శివారులో నమ్మదగిన సమాచారంతో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేకాడుతున్న నలుగురిని పట్టుకొన్నామని కోహిర్ ఎస్ ఐ సతీష్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 6,500లు, 5 సెల్‌ఫోన్‌లు, 7 బైక్ లను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

# పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు



**వెలుతురు చారకొండ 8 జనవరి:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమే ష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలా జీసింగ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పా ర్టీ ఉపాధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు గౌడ్.

# మాజీ జెడ్ పి టి సి శ్రీ రాముల జ్యోతి మాతృ మూర్తి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కిషోర్



## కొమ్మినేని జయచందర్ కుమారుడు సాకేత్ అర్జున్ మొదటి పుట్టినరోజు వేడుక లకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కిషోర్



**వెలుతురు, మోత్కూర్, జనవరి 8:** అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయ్యోధ్య మాతృమూర్తి చిప్పలపల్లి పెద్ద ఎల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డా.గాదరి కిశోర్ కుమార్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, అలాగే తిరుమలగిరి పట్టణంలోని ఆర్వీఎస్ కన్వెన్షన్ హాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీపీ కొమ్మినేని స్రవంతి సతీష్ సోదరుడు కొమ్మినేని జయచందర్ కుమారుడు సాకేత్ అర్జున్ మొదటి పుట్టినరోజు వేడుకకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన తుంగతుర్తీ మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఆయన కు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ఆయన చిన్నారి కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన కిషోర్ కుమార్, జిల్లా, మండల స్థాయిలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఆశ్రమ పాఠశాల తనిఖీ

- స్టూడెంట్స్ తో కలిసి భోజనం చేస్తున్న గిరిజన అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 08 :** నారాయణఖేడ్ జూకల్ శివారులోని ఆశ్రమ పాఠశాలను గిరిజన అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టూడెంట్స్ కు మెను ప్రకారం భోజనం పెట్టాలని, టీచర్లు స్టూడెంట్స్ కు మంచి విద్యాబుద్ధులు నేర్పి వారిని బావి పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. స్టూడెంట్స్ ఇంట్రెస్ట్ గా అన్ని సబ్జెక్టులు నేర్చుకోవాలని, జీవితంలో మంచి లక్ష్యాలను ఎన్నుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని మోటివేషన్ చేశారు. అనంతరం స్టూడెంట్స్ తో టీచర్లతో మాట్లాడి స్టూడెంట్స్ తో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్,టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు..

# నీళ్లకోసం తండ్లాట

● ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు

**నాగర్‌కర్నూల్, జనవరి 8 ( వెలుతురు):**
కాంగ్రెస్ పాలనలో తాగునీటి కోసం ప్రజలు తంటాల్డుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి పార్టీ ఫిరాయింపులు, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలో ప్రభుత్వం బిజీగా దీంతో పాలనా పడకేయడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని ఏడో వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో చాలా దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల సమస్య తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం... క్లీనర్ మృతి

**కరీంనగర్, జనవరి 8 ( వెలుతురు):**



కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హుజురాబాద్ మండలం మాందాడిపల్లిలో వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై అదుపుతప్పి లారీ చెట్టును ఢీ కొట్టింది. ప్రమాంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి డ్రైవర్‌ను స్థానికులు, ఫైర్ సిబ్బంది బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రాణాలు కాపాడే పోలీసులకే రక్షణ లేదు

● రిటైర్మెంట్ ఉద్యోగులకు శాపంగా కాంగ్రెస్ : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి 8 ( వెలుతురు):**
హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో ప్రజల ప్రాణాలు కాపాడిన పోలీసుల జీవితాలకే 'భద్రత' లేకుండా పోవడం సిగ్గు చేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రిటైర్డ్ పోలీసు ఉద్యోగి సాధిక్ అలీ 8 నెలల నుంచి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నానని, ఇక అతహత్యే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకుంటే గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని దుస్థితికి విశ్రాంత ఉద్యోగులను నెట్టడం శోచనీయమని విమర్శించారు.

# విందుభోజనంలో విషం కలిపిన దుర్మార్గుడు

● బంధువుల అప్రమత్తంతో తప్పిన పెనుముప్ప

**ముంబయి,జనవరి8( వెలుతురు):**
వివాహ రిసెప్షన్‌లో ఓ వ్యక్తి దుశ్చర్యకు పాల్పడ్డాడు. అతిథుల కోసం ఏర్పాటు చేసిన విందు భోజనంలో విషం కలిపాడు. తన మేనకోడలు తనకు ఇష్టం లేని పెళ్లి చేసుకోవడమే అందుకు కారణం. ఈ ఘటన మహారాష్ట్రలోని కొల్హాపూర్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని ఉత్రే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తన ఇంట్లోనే పెరిగిన మేనకోడలు మరో వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. తనకు ఇష్టం లేని పెళ్లి చేసుకోవడంతో ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఇటీవల మేనకోడలి పెళ్లి రిసెప్షన్‌కి వెళ్లిన అతడు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. అతిథుల కోసం ఏర్పాటు చేసిన వంటకాల్లో విషం కలిపాడు. ఇది గమనించిన కొందరు అతడిని అడ్డుకున్నారు. సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కానీ, అప్పటికే నిందితుడు పారిపోయాడు. ఆ ఆహార పదార్థాలను ఎవరూ తినకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఆహార పదార్థాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.

# పుష్పలో అదనపు సన్నివేశాల విడుదల

● సాంకేతిక కారణాలతో 17కు వాయిదా

**హైదరాబాద్,జనవరి8( వెలుతురు):**
కొన్ని అదనపు సన్నివేశాలతో కూడిన 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్‌ను విడుదల చేయాల్సి ఉన్నా...అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు చిత్ర బృందం వెల్లడించింది. సంబంధిత కంటెంట్ విషయంలో సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమవుతోందని తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఈ నెల 17 నుంచి కొత్త సన్నివేశాలతో కూడిన సినిమాని చూడొచ్చని పేర్కొంది. ప్రస్తుతం థియేటర్లలో ప్రదర్శితమవుతున్న చిత్రానికి అదనంగా 20 నిమిషాల నిడివి గల సన్నివేశాలను జోడిస్తున్నామని, ఈ నెల 11 నుంచి చూడొచ్చని మంగళవారం ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'పుష్ప 2' నిడివి 3 గంటల 20 నిమిషాల 38 సెకన్లు ఉండగా.. దానికి ఇంకా 20 నిమిషాల సీన్స్ యాడ్ చేస్తే, 3 గంటల 40 నిమిషాలు దాటిపోతుంది. అంటే ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు 4 గంటల పాటు 'పుష్ప' ప్రపంచంలో ప్రేక్షకుడు ఉంటాడు. మరోవైపు, ఈ చిత్రం ఇప్పటికే సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది. రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాల జాబితాలో రెండో స్థానంలో, తెలుగు సినిమాల లిస్ట్‌లో ప్రథమ స్థానంలోకి వచ్చింది. 'దంగల్' (రూ. 2 వేల కోట్లకుపైగా) తర్వాత ఇప్పటి వరకూ రెండో ప్లేస్‌లో ఉన్న 'బాహుబలి 2' (రూ.1810 కోట్లు)ను రికార్డును బ్రేక్ చేసింది. 32 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1831 కోట్లు (గ్రాస్) రాబట్టింది.

# ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న ఖిజర్ యాఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీలు..

● మొదటి మ్యాచ్ లో ఫ్రెండ్స్ సీసీ జహీరాబాద్ ను ఓడించి క్వార్టర్ ఫైనల్ కు చేరిన డాలి సీసీ జట్టు...

● రెండవ మ్యాచ్ లో అల్ ఫతే సీసీ (రాయల్ కార్స్) ను ఓడించి సెమీ ఫైనల్ కు చేరిన నేషనల్ కలిమ్ 11 జట్టు..

● ముఖ్య అతిధులుగా హాజరైన ముల్తానీ పటేల్, మొహమ్మద్ మొయిజుద్దీన్, జ్యోతి పండల్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం నాడు రెండు మ్యాచులు జరిగాయి. సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్, ముస్లిం యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మొయిజుద్దీన్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు ముల్తానీ పటేల్ మాట్లాడుతూ ఇంతచక్కటి టొర్నిని కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి, ఇందులో అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం కల్పించి స్థానిక యువతను దేశం నలుములల నుంచి క్రీడాకారులను రప్పించి వారి యొక్క అనుభవన్ని ఇక్కడ వేదిక ద్వారా పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయం అని అన్నారు. ప్రథమ పోటీలో డాలి సీసీ నాగర్ కర్నూల్ మరియు ఫ్రెండ్స్ సీసీ జహీరాబాద్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో టాస్ గెలిచి ఫ్రెండ్ సీసీ బ్యాటింగ్ ఎంచుకోని నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 138 పరుగులు చేయగా 138 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన డాలి సీసీ 12.3 ఓవర్లలో 2 వికెట్ల నష్టనికి 144 పరుగులు చేసి విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. అదేవిదంగా మధ్యాహ్నం జరిగిన రెండవ పోటీలో నేషనల్ కలిమ్ ఎలెవన్ జైనూర్ మరియు అల్ ఫతే సీసీ (రాయల్ కార్స్) జట్ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో రాయల్ కార్స్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 196 పరుగులు చేయడంతో 197 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేషనల్ కలిమ్ ఎలెవన్ 19.3 ఓవర్లలో 8 వికెట్ల నష్టనికి 199 పరుగులు చేసి విజయం సాధించి సేమి ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధి ముల్తానీ పటేల్, జ్యోతి పండల్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మొహమ్మద్ ఎక్బాల్, జ్యోతి పండల్, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, తులసీదాస్ గుప్త, మొయిజుద్దీన్ లష్కరి, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, రాకేష్ పబ్బతి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

## జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ



**జహీరాబాద్ వెలుతురు జనవరి 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో కొనసాగుతున్న ఖిజార్ యాఫై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్-3 లో భాగంగా బుధవారం మధ్యాహ్నం టోర్నీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు జహీరాబాద్ మండల



బీఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు ఖిజర్ యాఫై సూచన మేరకు తట్టు నారాయణని శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో ఉపయోగపడ్తాయన్నారు. గతంలో బాగారెడ్డి మైదానంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థికశాఖ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మానిక్ రావు మైదాన అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమలు చేపట్టినారని కొనియాడుతూ క్రికెట్ క్రీడను అడి క్రీడాకారులను ప్రోత్సహించినట్లు ఆయన తెలిపారు. టోర్నమెంట్ నిర్వహకులు ఖిజర్ యాఫైకి, కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం అధ్యక్షుడు నారాయణ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, వెంకటేశం చింతల్ ఘూట్, భీం రావు బీఆర్ఎస్, విజయ్ రాథోడ్ బీఆర్ఎస్, మొయిజుద్దీన్ లష్కరి, ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, నిర్వాహక కమిటీ సభ్యులు రిపోర్టర్ మహబూబ్ ,అబ్దుల్లా సిద్దిఖీ, పబ్బతి సంతోష్ గుప్త, తులసి దాస్ గుప్త, అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రూ.రెండు లక్షల కోట్లకు పైగా ప్రాజెక్టులకు శ్రీకారం

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**

**విశాఖపట్నం,జనవరి8( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం విశాఖ పర్యటనలో భాగంగా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను మరో ఎత్తుకు చేర్చుతూ రూ.రెండు లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.. విశాఖ సభలో వర్చువల్‌గా వీటిని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇందులో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ విలువే రూ.1.85లక్షల కోట్లు. రహదారులు, రైల్వే పనుల అంచనా రూ.19.5 వేల కోట్లు. వీటితోపాటు మరో 10కి పైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసారు. అలాగే.. కొత్తగా నిర్మించిన, విస్తరించిన ఆరు రహదారులు, రైల్వే లైన్లు జాతికి అంకితం చేసారు. ప్రధాని మోదీ విశాఖ సభా వేదికగా 12కు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ఆరుకు పైగా రహదారులను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పనుల విలువ దాదాపు రూ. రెండు లక్షల కోట్ల పైమాటే. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. 57 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టును 1,600 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన, కృష్ణపట్నానికి సంబంధించిన ఇండస్ట్రియల్ నోడ్, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన.,ఆదోని పట్టణం నుంచి ఎన్‌హెచ్-167ను కలుపుతూ బైపాస్ రహదారి, కొండమోరు నుంచి పేరేచర్ల రహదారి విస్తరణ,




సంగమేశ్వరం నుంచి ఆత్మకూరు వరకు రహదారి విస్తరణ, వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఎన్‌హెచ్-440 నాలుగు లేన్లకు విస్తరణ,ఎన్‌హెచ్-516 నుంచి పాడేరు బైపాస్ రహదారి నిర్మాణం,గుంటూరు నుంచి బీబీ నగర్ వరకు రైల్వే లైన్ డబ్లింగ్,మహబూబ్ నగర్ నుంచి కర్నూల్ మీదుగా డోన్ రైల్వే లైన్ డబ్లింగ్,గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్, రూ.19,500 కోట్ల విలువైన రహదారులు, రైల్వే ప్రాజెక్టులు.. ఇంకా ఇతర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆయన రాష్ట్రాని రావడం ఇదే మొదటిసారి.

ప్రధాని వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 1.5 లక్షల మందిని సమీకరించారు. సభ వేదికపై మోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయకుమార్ ఉన్నారు. ప్రధానికి కుడి వైపున గవర్నర్, ఎడమ వైపున ముఖ్యమంత్రికి సీట్లు కేటాయించారు.

పవన్‌కల్యాణ్, చంద్రబాబు ప్రసంగించిన తరువాత ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలు ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ప్రధాని ప్రసంగాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అనువదించారు.

# బీజేపీ వర్సెస్ టీడీపీ





**అనంతపురం, జనవరి 8 వెలుతురు:**

జేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ నటి మాధవీలత మధ్య మాటల యుద్ధం సాగుతున్న విషయం తెల్సిందే. ఆ యుద్ధం మాధవీలతపై కేసు నమోదు వరకు దారితీసింది. ఈ విషయం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడ స్పందించారు. మాధవీలతకు మద్దతు పలికిన మంత్రి సత్యకుమార్, జేసీకి ఒకదశలో వార్నింగ్ ఇచ్చారు. అయితే ఉదయం నుండి జేసీ వర్సెస్ మాధవీలత గురించి మీడియా, సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో అయితే అదిగో అరెస్ట్, ఇదిగో అరెస్ట్ అంటూ వదంతులు వ్యాపిస్తున్నాయి. ఇలా ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది.ఇంత జరుగుతుంటే మాధవీలత మాత్రం బాగా నిద్రపోయారట. అదికూడ నిద్ర లేచి చూసేసరికి ఫోన్ నిండా మిస్డ్ కాల్స్ ఉన్నాయట. తన ఫేస్ బుక్ అకౌంట్ ద్వార మాధవీలత స్పందిస్తూ.. తనకు బాగా మైగ్రేన్ తలనొప్పి ఉందని, అందుకు బాగా నిద్రపోయానని ప్రకటించారు. అలాగే తన ఫోన్ కు ఎందరో మీడియా ప్రతినిధులు ఫోన్లు చేశారని, నిద్ర లేచి ఫోన్ చూసి ఖంగుతిన్నట్లు తెలిపారు. వాట్సప్ ఓపెన్ చేసినా కూడ, తన న్యూస్ లే తనకు కనిపిస్తున్నాయని ఇదెక్కడి రాద్ధాంతమంటూ ఆమె తన అభిప్రాయం వ్యక్తం చేశారు.తాడిపత్రిలో దివాకర్ ట్రావెల్స్ కుచెందిన బస్సులు తగలబడటం వెనుక బీజేపీ నేతలున్నారని జేసీప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. డిసెంబర్ 31వ తేదీన మహిళలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే బీజేపీ నేతలు విమర్శలు చేశారని.. అయినా తాను నిర్వహించానని అందుకే బస్సులు తగులబెట్టారన్నారు. ఈ క్రమంలో ఆయన బూతులు అందుకోవడంతో బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడిపత్రిలోని పెన్నా నది ఒడ్డున జేసీ పార్కులో డిసెంబర్ 31న వేడుకలు నిర్వహించారు. ఈ పార్కులో నిర్వహించే వేడుకలకు వెళ్లవద్దని మాధవీలత ఓ వీడియో రిలీజ్ చేశారు. అక్కడ మహిళలకు భద్రత లేదని .. జేసీ పార్కు వద్ద గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉంటాయని ఆరోపించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పూర్తి చేసుకుని వెళ్లే సమయంలో మత్తులో వాళ్లు ఏమైనా చేయవచ్చని అన్నారు. మాధవీలత వ్యాఖ్యలపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పట్టణ మహిళలకు అవమానం జరిగేలా మాట్లాడార ని అన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాధవీలతపై తాడిపత్రిలో పోలీసు స్టేషన్‌లో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కుంకరి కమలమ్మతో పాటు టీడీపీ మహిళా కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని కోరారు. జనవరి 2వ తేదీన తెల్లవారిజామున జేసీ బస్సులు దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తేల్చారు. కానీ ఇది బీజేపీ నాయకుల పనే అని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. జగనే నయం అని.. జగన్ కేవలం తన బస్సులను సీజ్ చేయించారని.. కానీ మీరు మాత్రం బస్సులు తగలబెడుతున్నారంటూ బీజేపీ నాయకులపై ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై తాను ఫిర్యాదు చేయనని.. పోలీసులే సుమోటోగా కేసు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కూటమిలో ఉంటూ ఇలా మాట్లాడటం తగదని బీజేపీ నేతలు జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బీజేపీపై జేసీ ప్రబాకర్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదని విమర్శించారు. జేసీ వ్యాపారాలపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయన్నారు. కూటమిలో ఉన్న బీజేపీపై జేసీ ప్రభాకర్‌రెడ్డి అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జేసీ ఆయన వయసుకు తగిన విధంగా నడుచుకోవాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు.

# ఎమ్మెల్యేలకు సర్వే టెన్షన్

**నెల్లూరు, జనవరి 8 వెలుతురు:**



చంద్రబాబు.. సీఎం మాత్రమే కాదు.. ఓ సీఈఓ అని చాలా మంది చెబుతూ ఉంటారు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరి పనితీరుపై ఆరా తీస్తూనే ఉంటారు. వారి పనిలో ప్రొగ్రెస్ గురించి నిత్యం తెలుసుకుంటూనే ఉంటారు. ప్రజెంట్ ఆయన టీడీపీ ఎమ్మెల్యేల ఆరు నెలల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్ చేశారు. ప్రజలకు ఎంఖీూ కాల్స్ చేసి ఎమ్మెల్యేలు ఎంత వరకు అందుబాటులో ఉంటున్నారో తెలుసుకుంటున్నారు. పనితీరు బాగుంటే ఒకటి .. పర్వాలేదు అనిపిస్తే రెండు .. బాగోకపోతే మూ డు ప్రెస్ చెయ్యాలని కోరుతూ ప్రజలకు కాల్స్ వెళు తున్నాయి.పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి ఈ సర్వే మొదలైంది. గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు. నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాబులో ఉండాల్సిందేనని అన్నారు. గతంలో టికెట్ ఇచ్చే సమయంలోనే చంద్రబాబు ఈ కాల్స్ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇప్పుడు ప్రజల నుంచి, కార్యకర్తల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీంతో సర్వేల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయో అని ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది.6 నెలల్లో మీ శాఖల పురోగతిపై మీరు రిపోర్టు ఇస్తారా? మీ రిపోర్టులు నన్నే ఇవ్వమంటారా? ఇప్పటికే చాలా సార్లు అడిగా.. అయినా మార్పు రాలేదు.. పని తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు.. ఇవి నిన్న కేబినెట్ మీటింగ్‌లో మంత్రులపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.మంత్రుల పనితీరు సరిగా లేదని సీఎం ప్రధాన ఆరోపణ. పనిలో వేగం పెంచాలని.. లేదంటే జరగబోయే పరిణామాలకు తనను బాధ్యుడిని చేయొద్దని చెప్పేశారు సీఎం. పనితీరు సరిగా లేదన్నది ఒక కారణమైతే.. ఆరునెలల పనితీరుపై నివేదికలు ఇవ్వకపోవడం చంద్రబాబు కోపానికి మరో కారణం.పలుసార్లు నివేదికలు కోరినా.. రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ తప్పా మరెవ్వరూ ఇవ్వలేదు. దీంతో ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సహించేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరి పని తీరును తాను గమనిస్తు న్నానని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని గంటలు పని చేస్తున్నారు? ఎంత వరకు సమీక్షలు నిర్వహిస్తున్నారు? సంబంధిత శాఖల్లో ఫైల్స్ ఎంత త్వరగా మూవ్ అవుతున్నాయో తన దగ్గర లెక్కలు ఉన్నాయని చెప్పారు సీఎం.సంబంధిత శాఖల్లో అధికారులు పనితీరు కూడా మంత్రుల బాధ్యతేనని సీఎం స్పష్టం చేశారు. ఎవరి పని తీరుపై వాళ్లు నివేదికలు ఇవ్వకపోతే.. తానే అందరి రిపోర్టులు బయట పెడతానని ఆయన చెప్పారు. అయితే.. మిగిలిన వారి సంగతి పక్కన పెడితే..ఆరు నెలల నివేదికలను మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఇవ్వకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది.

# ఇందిరమ్మఇళ్ల సర్వేకు టెక్నికల్ ఎఫెక్ట్...

**కరీంనగర్, జనవరి 8 ( వెలుతురు):**



ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలేని నిరుపేదలకు స్వంత ఇంటి కలను నిజం చేస్తాం'... ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హామీ. ఈ హామీని నిలబెట్టుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక కోసం ముమ్మరంగా సర్వే చేపట్టింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు.గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ ప్రాబ్లం ఉండగా పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న వారు అందుబాటులో లేకపోవడం అడ్రస్ సరిగా ఉండకపోవడంతో సర్వేకు ఆటంకంగా మారింది. డిసెంబర్ నెలాఖరులోగా సర్వే పూర్తి పూర్తిచేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా సాంకేతిక సమస్యలతో జనవరి 3 వరకు 75% మాత్రమే సర్వే పూర్తయింది. గ్రామీణ ప్రాంతాల్లో కాస్త పర్వాలేదనుకున్నా పట్టణ ప్రాంతాల్లో మాత్రం 70 శాతం కూడా పూర్తి కాలేదు. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సర్వే అధికారులు అష్టకష్టాలు పడుతు న్నారు.పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల లో నెట్ వర్క్ ప్రాబ్లాన్ని అధికమించేలా గ్రామ కార్యదర్శి హరికృష్ణ పొడవాటి కర్రకు సెల్ ఫోన్ కట్టి హాట్ స్పాట్ ఆన్ చేసి ట్యాబ్ కు కనెక్ట్ చేసుకుని యాప్ లో సర్వే డేటా పొందుపర్చి ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తి చేశారు. నెట్వర్క్ ప్రాబ్లం, సాంకేతిక సమస్యలతో రోజుకు 10 నుంచి 15 ఇళ్ల కంటే ఎక్కువ సర్వే చేయలేకపోతున్నామని పలు గ్రామల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళ కోసం ప్రభుత్వానికి ప్రజాపాలన కార్యక్రమంలో 8054554 దరఖాస్తులు రాగ, ఇప్పటివరకు 5990889 సర్వే నిర్వహించారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 94 శాతం సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో అతి తక్కువగా 16 శాతం దరఖాస్తులపైనే సర్వే జరిగింది. కరీంనగర్ నగరం పాలక సంస్థలో 56 శాతం సర్వే పూర్తయింది. హైదరాబాద్ మినహాయించి మిగతా 32 జిల్లాల్లో వారం పదిరోజుల్లో 100 శాతం సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి. సర్వేను వేగవంతం చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కరీంనగర్ జిల్లాలో 82 శాతం పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు గ్రామాల్లో 88 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 56 శాతం సర్వే పూర్తయినట్లు కలెక్టర్ పమెలా సత్పతి ప్రకటించారు. త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని తెలిపారు.మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేసి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంక్రాంతి తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల జాబితా తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో ఇందిరమ్మ కమిటీలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. అనంతరం గ్రామాల వారీగా లబ్దిదారుల ఎంపిక జాబితాలను జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు. కలెక్టర్లు పరిశీలించాక ఇన్చార్జి మంత్రులకు పంపిస్తారు. ఇన్చార్జి మంత్రి ఆమోదం తెలిపితే లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే నగదును విడతల వారీగా జమచేస్తారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకున్నా, ప్రస్తుతం శిథిలావ స్థలో ఉన్న ఇంటి యాజమాన్ల వివరాలను సైతం సర్వే యాప్ లో పొందుపర్చాలని క్షేత్రస్థాయి అధికారులను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకు నేందుకు ముందుకు వస్తే? అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపరు స్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని తెలిపారు.

# రూ.15 వేల కోసం మూడేళ్ల చాకిరీ!




**నాగర్ కర్నూలు జనవరి 8 వెలుతురు:**

రూ.15 వేల అప్పు తీర్చడం కోసం ఈ బడుగు జీవులు మూడేళ్లు వెట్టిచాకిరీ చేశారు. కళ్లముందే కన్నబిడ్డలు చనిపోతే, పనిచేసే చోటికి కాస్తంత దూరాన, మట్టిలో పాతేయమన్నాడు యజమాని. తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూలు జిల్లా గుంపనపల్లిలో దాసరి వీరయ్య, జ్యోతికి జరిగిందీ విషాదం. మొన్న నవంబరుతో వీరి వెట్టికి కాలం తీరి, ఈ విషయం వెలుగుచూసింది. ఇంతటి దారుణమైన పరిస్థితులు అనుభవించిన ఈ జంట ఇప్పుడు రోజు కూలికి వెళుతున్నారు. తమ పెద్ద బిడ్డ నాలుగేళ్ల చిన్నారిని భుజాన వేసుకుని పనికెళు తున్న వీళ్లుతాము పడ్డ కష్టాలను ఆవేదనతో వివరిస్తున్నారు.
చెంచు తెగకు చెందిన వీరయ్య, జ్యోతి %ా% చంద్య నాయక్ ముదావత్ పొలంలో మూడేళ్ల క్రితం పనికి వచ్చారు. పొలం యజమాని దగ్గర తీసుకున్న రూ.15 వేలు అప్పు తీర్చడం కోసం ఈ పనికి కుదిరారు. రెండు నెలలు, రెండేళ్లు, నాలుగేళ్ల వయసున్న బిడ్డలతో పనికి వచ్చిన ఈ కుటుంబం పట్ల యజమాని ఎప్పుడూ దయ చూపలేదు. తను పడ్డ కష్టాల గురించి వీరయ్య ఇలా చెబుతున్నాడు. 'చిన్న బిడ్డలిద్దరికీ జ్వరం వచ్చింది, కామెర్లు సోకాయి. ఆస్పత్రికి వెళ్దామంటే మా చేతిలో చిల్లిగవ్వ లేదు. యజమానిని ఎన్నిసార్లు అడిగినా డబ్బు ఇవ్వలేదు. 'రేపు, మాపు' అంటూ కాలయాపన చేశాడు. చూస్తుండగానే బిడ్డలిద్దరూ మా కళ్లెదుటే చనిపోయారు. మేం పని చేస్తున్న పొలానికి కాస్తంత దూరంలోనే ఇద్దరినీ మట్టిలో కలిపేశాం' అని వీరయ్య ఏడుస్తూ చెబుతుంటే జ్యోతి అచేతనంగా శూన్యంలోకి చూస్తూ ఉంది. చెప్పులతో కొట్టేవారు: రేషన్ బియ్యం కొనుక్కునేందుకు యజమాని అనుమతి ఇచ్చేవాడు. కానీ కూరగాయలకు డబ్బులు ఇవ్వకుండా వేధించేవాడు. పాడైపోయిన, ఎండిపోయిన కూరగాయలు తీసుకొచ్చి వాటితోనే వంట చేసుకోమనేవారు. ఈ మూడేళ్లపాటు ఒక్క జత బట్టలతోనే కాలం గడిపాను. ఎప్పుడైనా డబ్బులు కావాలని అడిగితే చెప్పులతో కొట్టేవారు. ముఖం మీద, వీపు మీద, ఎక్కడ పడితే అక్కడ అదేపనిగా బాదేవారు. ఈ అవమానాలన్నీ రూ.15 వేలు అప్పు తీర్చేందుకే పడ్డాం' అని వీరయ్య తను పడ్డ వేదనను వివరించాడు.
జ్యోతి, వీరయ్య ఈ పనికి రాకముందే, జ్యోతి తల్లిదండ్రులు ఈ పొలంలో వెట్టి చేస్తున్నారు. జ్యోతి తండ్రి చనిపోయేంతవరకు అక్కడే పనిచేశాడు. తల్లి ఇంకా అక్కడే పనిచేస్తోంది. పొలంలో మనుషులు తక్కువైన ముదావత్, వీరయ్య పనిచేస్తున్న పొలం యజమానితో ఒప్పందం చేసుకున్నాడు. అతని దగ్గర వీరయ్య చేసిన అప్పు తీర్చేసి, అక్కడ నుండి తన పొలానికి వీళ్లని తీసుకొచ్చాడు. ఈ మొత్తం వ్యవహారం వీరయ్య, జ్యోతికి చివరివరకు తెలియదు. ముదావత్ పొలానికి వచ్చాక వీరయ్య పిచికారీ చేసే పని, జ్యోతి పత్తి తీయడం, కలుపు తీయడం చేశారు. కరెంటు సౌకర్యం లేని, ఒక్క మనిషికి సరిపోయే గదిలో ముగ్గురు పిల్లలతో ఈ జంట మూడేళ్లు గడిపింది.
విశ్రాంతి లేకుండా పనిచేశాం: ఎక్కువ పనిగంటలు చేసినా యజ మానికి అసలు కనికరం ఉండేది కాదు. ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసటతో నిద్ర లేవడం ఆలస్యమైనా తన్ని లేపేవారు. 'ఇప్పటిదాకా పడుకుంటారా' అని నోటికొచ్చినట్లు తిట్టేవారు. కొట్టేవారు, చేతిలో ఏది ఉంటే దాంతో బాదేవారు. చాలా దయనీయ పరిస్థితులు అనుభవించాం. పండక్కి ఊరు వెళ్లాలన్నా తక్కువ రోజుల సమయమే ఇచ్చేవారు' అని ఆ బాధను గుర్తు చేసుకున్నాడు వీరయ్య.
వెట్టి నుండి బయటికి వచ్చిన ఈ జంటని స్థానిక స్వచ్ఛంద సంస్థ కలిసింది. దాని చొరవతో ఈ విషయం మరో సంస్థ ఫౌండేషన్ ఫర్ సస్టైన్‌బుల్ డెవలప్‌మెంట్ (ఎఫ్ఎస్‌డి) దృష్టికి చేరింది. 'ఇంత తక్కువ మొత్తానికి ఇంత కాలం పనిచేయడం, ఇన్ని కష్టాలు పడడం తెలిసి చాలా ఆశ్చర్యపోయాం. వ్యవసాయ కూలీలకు ఇచ్చే వేతనం ఇచ్చినా ఈ అప్పు 15 రోజుల్లో తీరిపోతుంది' అని ఎఫ్ఎస్‌డి సభ్యులు మహేష్ చెబుతున్నారు. వీళ్ల చొరవతో ఈ విషయం జిల్లా మెజిస్ట్రేట్ వద్దకు వెళ్లింది. వీరయ్య దంపతులకు పరిహారం అందేలా చూస్తామని సంస్థ నిర్వాహకులు చెబుతున్నారు.

# ఏపీలో ఎస్సీ లెక్కల మిస్సింగ్..

**విజయవాడ, జనవరి 8 వెలుతురు:**

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కసరత్తు గందరగోళంగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు నిర్వహించన కులగణన ఆధారంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కసరత్తు చేయడం ఈ గందరగోళానికి కారణమైంది.2024 జనవరి మరియు ఫిబ్రవరి నెలలలో రాష్ట్రంలోని అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుసుకోడానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లతో సర్వే చేయించింది. ఈ సర్వేను వాలంటీర్లు డోర్ టు డోర్ తిరిగి చేయలేదని, వాళ్ళ పరిధిలో నివసించే వారి కుటుంబ వివరాలను వారికి తెలిసినంత వరకూ రాసుకున్నారని? ఒక మాదిరి చిన్న పట్టణాల నుండి పెద్ద పట్టణాల వరకూ అసలు ఎన్యూమరేషన్ చేయలేదని పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికలు సమీపించడంతో వైసీపీ ప్రభుత్వం ఈ సర్వే వివరాలను పబ్లిష్ చేయలేదు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ సర్వే లోని ఎస్సీ కులాల డేటాను తీసుకుని ఫిజికల్ కాపీలను ఆయా గ్రామ వార్డు సచివాలయాల వారీగా నోటీస్ బోర్డు లో డిసెంబర్ 26, 2024 న ప్రకటించి అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31, 2024 లోపు తెలియచేయాలని అంటే 5 రోజుల సమయం ఇచ్చారు. దీనిపై ప్రచారం మాత్రం చేయలేదు. ఈ జాబితాలు ఎందుకు ప్రకటిస్తున్నారనే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించలేదు.వైసీపీ హయంలో వాలంటీర్లు నిర్వహించిన సర్వే తప్పుల తడకగా




ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా దళితుల్ని పెద్ద సంఖ్యలో క్రైస్తవులుగా నమోదు చేశారని, కుటుంబాల వారీగా కులాల నమోదు చేయడంలో ఉద్దేశపూర్వకంగా తప్పు ఎంట్రీ చేశారని, ఒక కులానికి బదులు ఇంకొక కులం రాశారని అసలు చాలా చోట్ల ఎన్యూమరేషన్ చేయలేదని గ్రామ వార్డు స్థాయిల నుండి ఫిర్యాదులు అందుతున్నాయి.మరోవైపు గత ఏడాది జనవరిలో నిర్వహించిన సర్వే నివేదికలను ఆయా గ్రామ వార్డు సచివాలయాల నోటీస్ బోర్డుల్లో ఉంచారనే సంగతి 90 శాతం మందికి తెలియదు. తమ వివరాలను తనిఖీ చేసుకున్న వారిలో కూడా అత్యధికంగా తప్పుగా నమోదు చేశారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి.తమ కులం, మతం వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని ఆయా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని అడుగుతుంటే వాటిని సరిచేయడానికి డాక్యుమెంట్స్ కావాలని, రుజువులు సమర్పించాలని సతాయిస్తున్నారని జనం వాపోతున్నారు.అసలు డోర్ టు డోర్ సర్వే తాము చేయలేదని తమకు తెలిసిన వివరాలను ట్యాబ్‌లలో నమోదు చేసినట్టు వాలంటీర్లు చెబుతున్నారు. కులాల వారీగా సర్వే చేయించిన అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ సర్వేను పబ్లిష్ చేసే సాహసం కూడా చేయలేదు. అదే సర్వేఆధారంగా ఎస్సీ కులాల జనాభాను నిర్ధారణకు రావడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.2015 వ సంవత్సరంలో ఇదే ఎన్డీఏ ప్రభుత్వం జీఓ నెంబర్ 25 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల ఎస్సీ జనాభా లెక్కలను జిల్లాల వారీగా ప్రకటించి, ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ పథకాలను ఆయా ఎస్సీ ఉపకులాల జనాభా ప్రకారం అందించాలని నిర్ణయించింది. 2011 జనాభా లెక్కలను దీనికి ప్రాతిపదికగా తీసుకున్నారు.కుల గణన, అందులోనూ ఎస్సీల కుల గణన క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఆధారంగా చట్ట ప్రకారం సూచించబడిన అధీకృత సంస్థతో, నిర్దేశించిన విధివిధానాలతో, మల్టీ లెవెల్ క్రాస్ వెరిఫికేషన్ చేసి అభ్యంతరాలను స్వీకరించి, వైడ్ పబ్లిసిటీ ద్వారా అందరిలో అవగాహన కల్పించి చేయాల్సిన ప్రక్రియను చట్టబద్ధత లేని వాలంటీర్లతో నిర్వహించడం, ఎస్సీల జనాభా సంఖ్యను నిర్దేశించడానికి వాడటంపై అభ్యతంరాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ సర్వే గణంకాలపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నారనే సమాచారం కూడా ప్రజలకు లేకపోవడాన్ని అయా వర్గాల ప్రజలు తప్పు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనాభా సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం, ప్రతి ఇంటిలో జనాభా వివరాలు మ్యాపింగ్‌లో నమోదై ఉండటంతో ప్రతి ఒక్కరికి ఆన్‌లైన్‌లో వాటిని స్వయంగా తనిఖీ చేసుకునే సదుపాయం కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకోచ్చాడు.

## ఆ సన్నివేశాలను తొలగించండి

### కోర్టును ఆశ్రయించిన రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.






## రజినీ కూలీ సినిమా వాయిదా కారణం ఏంటో తెలుసా..?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




## ఎమర్జెన్సీ సినిమాకు ప్రియాంకాగాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్


ఎ బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





## గేమ్‌ఛేంజర్, డాకు మహారాజ్‌కు ఏపీ హైకోర్టు బిగ్‌షాక్




ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహరాజ్ సినిమాలకు సంబంధించిన మూవీటీమ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్‌లో కోరారు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది. ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా.. ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉండనున్నాయి.

## విలన్‌గా మారిన స్టార్ హీరో

ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలలోను సీనియర్ స్టార్ హీరోలు విలన్ల అవతారమెత్తుతున్నారు. కొందరు లీడ్ రోల్ ఆఫర్స్ రాకపోవడంతో, మరికొందరు నటనలో వైవిధ్యతను చూపించేందుకు విలన్లుగా అవతారమెత్తి ఇండస్ట్రీలో ఎక్కువ కాలం ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో ఇప్పుడు విలన్ అవతారమెత్తాడు. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.. జాతీయ అవార్డు విజేత, దర్శకురాలు సుధా కొంగర ప్రస్తుతం తమిళ్ యాక్టర్ శివ కార్తికేయన్ 25వ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం విలన్ గా స్టార్ యాక్టర్ 'జయం రవిని' పరిశీలించారు. దీనికి ఆయన ఓకే కూడా చెప్పేశాడు. ఇదంతా ఎలా జరిగింది అనే అనుభవాన్ని హీరో శివ కార్తికేయన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన మాట్లాడుతూ.. "ఇందులో అత్యంత ఆసక్తికరమైన విషయం జయం రవి సర్ విలన్ పాత్ర చేయడం. ఇది చాలా బలమైన పాత్ర. ఆయన 'యస్... ఈ



సినిమా చేస్తున్నాను' అని చెప్పినప్పుడు నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, నేను కాలేజీలో ఉన్నప్పుడే ఆయన సినిమాలు చూడడం ప్రారంభించాను. నా కాలేజ్ డేస్ సమయంలో ఆయన సినిమా రంగంలోకి ప్రవేశించారు. చిత్ర పరిశ్రమలో ఆయన నాకు సీనియర్. ఆయన సినిమాలను ఎంతో ఆస్వాదించాను. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం, ఒకరిపై ఒకరు పోరాడే సన్నివేశాల్లో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇక సుధా మేడమ్ చాలా శ్రద్ధగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. అందుకే ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదు. ఆమె ఎప్పుడూ ఎనర్జీతో ఉంటారు" అన్నారు సినిమా థియేటర్లు "మేం ఈ సినిమాకి షూటింగ్ ప్రారంభించాం. రెండు రోజుల క్రితం ప్రోమో షూట్ జరిగింది. ఇంకా షూటింగ్ కొనసాగుతోంది. ఇది పెద్ద స్థాయిలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా. ఇది మరింత భారీ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమాలో శ్రీలీల, అథర్వా నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. రవి కె. చంద్రన్ గారు సినిమాటోగ్రాఫీ చేస్తున్నారు. మరోవైపు ఏఆర్ మురుగదాస్ గారితో చేస్తున్న నా సినిమా 90 శాతం పూర్తయ్యింది. మిగిలిన 10 శాతం, సల్మాన్ ఖాన్ తో తీస్తున్న సినిమా షూటింగ్ ముగించుకుని మురుగదాస్ గారు తిరిగి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం" అని చెప్పుకొచ్చారు.

## యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్

**కాకినాడ, జనవరి8(వెలుతురు):**
యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు ఈనెల 5, 6, 7, 8 తేదీలలో కాకినాడలో పిఆర్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 20 వేలకు పైగా యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొన్నారు. ఆఖరి రోజు బుధవారం నిర్వహించిన ప్రతినిధుల సభలో యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగం రక్షణే ధ్యేయంగా కదలాలని, దీనికోసం అంతా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో విద్యారంగం ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో నడుస్తూ శరవేగంగా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. దీని ఫలితంగా పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ? ఉపాధ్యాయులంతా నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ బడులను, ఉద్యోగ ఉపాధ్యాయులను పరిరక్షించుకోవడానికి భవిష్యత్తు ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సమైక్యంగా ఉండాలని కోరారు. పిల్లలను సాంకేతిక దృక్పథం వైపు నడిపించాలన్నారు. దేశ సమగ్రత, లౌకికతత్వం కాపాడుకోవడానికి శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే ఎపి యుటిఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నల్లి విశ్వనాధ్ ఎన్నికయ్యారు. సఖినేటిపల్లి మండలానికి చెందిన విశ్వనాద్ యుటిఎఫ్ మండల కార్యదర్శిగా, అద్యక్షుడుగా, జిల్లా కార్యదర్శిగా, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శిగా అనేక సేవలు అందించారు. ఇటీవల జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతంకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ బడులను బలోపెతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం యుటిఎఫ్ పని చేస్తుందన్నారు.

## కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం


- జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్



**తిరుమల, జనవరి8(వెలుతురు):**
తిరుమల శ్రీవారి ఆలయం వద్ద నుంచి ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం బయలుదేరింది. కల్యాణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి జెండా ఊపి ప్రయాగ్‌రాజ్‌కు కళ్యాణరథాన్ని పంపారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ మహా కుంభ మేళా నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో 2.5 ఎకరాల్లో శ్రీవారి నమూన ఆలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ నెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు భక్తులకు స్వామి వారీ దర్శనం కల్పిస్తామని అన్నారు. నమూనా ఆలయంలో స్వామి వారికీ నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని, జనవరి 18, 26, ఫిబ్రవరి 3,12వ తేదీల్లో శ్రీవారికీ ప్రత్యేక కళ్యాణోత్సవ సేవను నిర్వహిస్తామన్నారు. డిప్యుటేషన్‌పై 150 మంది సిబ్బందిని ప్రయాగ్‌లో నియమించామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం కల్పిస్తామని ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు.

## మహాకుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది

- రైల్వేశాఖ పెద్ద ఎత్తున ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు



**న్యూఢిల్లీ, జనవరి8(వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు.. ఆ తర్వాత 2-3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్- అయోధ్య-వారాణసీ-ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్- సంగమ్ ప్రయాగ్- జాన్‌పూర్-ప్రయాగ్- ప్రయాగరాజ్, గోవింద్‌పురి-ప్రయాగరాజ్-చిత్రకూట్-గోవింద్‌పురి, ఝూన్సీ-గోవింద్‌పురి- ప్రయాగరాజ్- మాణిక్‌పూర్- చిత్రకూట్-ఝూన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు. కాగా మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి

- ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 150 ఎకరాల భూమి సేకరించాలి
- ప్రధాన మంత్రి కుసుం పథకం పై రైతులకు ప్రచారం కల్పించాలి
- అటవీ హక్కు భూములలో లాభసాటి పంటల సాగు జరిగేలా కృషి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**పెద్దపల్లి జనవరి8(వెలుతురు):**
రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ



సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించా రు. జిల్లాలలో ఆసక్తి గల మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని , అటవీ ప్రాంతాల్లో భూముల పై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో ఆ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతు న్నాయని, ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇక నుంచి అటవీ శాఖ పంపిణీ చేసిన భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో సబ్ స్టేషన్ సమీపంలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వివరాలను రెండు రోజులలో అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

**న్యూఢిల్లీ, జనవరి8(వెలుతురు):**
చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్‌ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడు తుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాం తంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా




భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com